

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 23 ఫిబ్రవరి 2025


## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు : మంత్రి దామోదర్ రాజనర్సింహ





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: ఈనెల 27న జరగనున్న మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డికి మద్దతుగా మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండ సురేఖ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య, ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. గత 14 నెలల పాలనలో 56,000 ఉద్యోగాలను భర్తీ చేశామని, వైద్య ఆరోగ్య శాఖలో 7,500 ఉద్యోగాలను కల్పించామని చెప్పారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే వేలాది ఉద్యోగాల భర్తీకి పరీక్ష ఫలితాలను ప్రకటిస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకారం కొత్త నోటిఫికేషన్లు విడుదల చేస్తామని వెల్లడించారు.

కుల గణన సర్వే - రాష్ట్ర అభివృద్ధికి కీలకం

1931లో దేశవ్యాప్తంగా నిర్వహించిన కుల గణన సర్వేను ప్రజా ప్రభుత్వం మళ్లీ చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ వెనుకబాటును అర్థం చేసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు ఈ సర్వే ఎంతో అవసరమని తెలిపారు. అలాగే, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.

**పట్టభద్రుల అభ్యర్థికి పూర్తి మద్దతు....**

పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా విద్యావంతుడు, విద్యా ప్రదాత అయిన డాక్టర్ వి. నరేందర్ రెడ్డిని పోటీకి నిలిపామని మంత్రి వివరించారు. ప్రతి సంవత్సరం 50,000 మంది గ్రాడ్యుయేట్లను రాష్ట్రానికి అందించిన ఘనత ఆయనకుందని పేర్కొన్నారు. డాక్టర్ నరేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో పట్టభద్రుల ఓటర్లను కలుసుకొని అభివృద్ధి కార్యక్రమాలు, అభ్యర్థి విశేషాలను వివరించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టిపిసిసి జగ్గారెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ బాబు, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అవుల అంజి రెడ్డి కాంగ్రెస్ నాయకులు తుపాజీ అనంత కిషన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బుదేరా మహిళా డిగ్రీ కళాశాలలో వీటీజీ సెట్ ప్రవేశ పరీక్ష



మునిపల్లి : గురుకులాల్లో 2025 - విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి నుంచి 9వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 23న ప్రవేశపరీక్ష బుదేరా మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బోళ్ళ మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని, హాల్ టికెట్ వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8688993022, 9121004525 గల నంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పై సిబ్బందికి అవగాహన కార్యక్రమం

: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియయస్.,





- పని ప్రదేశంలో మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలి..
- ఇతరుల పట్ల గౌరవం అనేది మొదటగా మన నుండి ప్రారంభంకావాలి..
- 3-నెలల వృత్తి నైపుణ్యత శిక్షణను పూర్తి చేసుకున్న కొత్త కానిస్టేబుల్స్ కు పలు సూచనలు


మిగతా 4లో


## వెలిమెల మోడల్ స్కూల్, ఉస్మాన్ నగర్ కస్తూరిబా పాఠశాలల ఆకస్మిక తనిఖీ : కలెక్టర్ క్రాంతి వల్లూరు






మిగతా 8లో

## ఆత్మ లింగేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్

### హాజరైన బిచ్కుంద దుద్యాల బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు..



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆత్మ లింగేశ్వర స్వామి శివాలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో శనివారం జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. బిచ్కుంద కిని మహారాజ్ . దుద్యాల పీఠాధిపతి సర్వేశ్వర మహారాజ్.. బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ప్రవచనాలు చేశారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు.. శనివారం ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా దేవత పూజలు.. మూల మంత్ర హవనం.. రుద్ర హోమం.. ధాన్య అభిషేకం.. పుష్పాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాల లో పాల్గొంటున్నారు.. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. గొట్టిముక్కుల గ్రామ పెద్దలు ఆలయ కమిటీ బాధ్యులు దత్తు సూర్యప్రకాష్ హనుమంతు సంగయ్య కిషన్ గంగారాం . కృష్ణమూర్తి.. బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ శ్రావణ్ కుమార్ బొగుడాల కృష్ణ అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## జహీరాబాద్ మాజీ ఎంపీ బీవీ పాటిల్

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా బీపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. దేశం మొత్తం భారతీ- య జనతా పార్టీ వైపు చూస్తుందని.. ఇటీవల ఢిల్లీలో మహారాష్ట్రలో భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు.. బిజెపితోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. మాజీ సర్పంచ్ సుధాకర్.. మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. బొగుడాల



కృష్ణ. రాజమళ్ళ సాయిలు.. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు పెంచాలి: అడిషనల్ కలెక్టర్. గరిమ అగర్వాల్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్వయం సహాయక సంఘ సభ్యులందరికి నిర్దేశించిన బ్యాంకు లింకేజి రుణాలను సకాలములో అందించి ఉపాది అవకాశాలు పెంచాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శనివారము సిద్ధిపేట కల్లెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి సెర్ప్ మరియు మెప్మా ఉద్యోగుల సమీక్ష సమావేశానికి హాజరై యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను, ఇందిరా మహిళా శక్తి-ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను, పాడి పశువుల కొనుగోలు యూనిట్స్ ను, యునిఫారం స్టిచింగ్ పై మండల స్థాయి ఎ.పి.యం, సి.సి లను రివ్యూ చేయడం జరిగింది. 2024-25 ఆర్థిక సం,, లో రూ,, 895.61 కోట్ల యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను అందించవలసి ఉండగా రూ,, 831.98 కోట్ల రుణాలను అందించడం







జరిగిందని మిగిలిన రూ,, 63.62 కోట్ల బ్యాంకు లింకేజి రుణాలను మార్చ్,7 లోపు అందించి అన్ని మండలాలు 100% టార్గెట్ పూర్తి చేయాలనీ ఆదేశిస్తూ, మెప్మా ఉద్యోగులు కూడా తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అలాగే యన్.పి.ఎ ఉన్న యస్.హెచ్.జి లకు యం.సి.పి లు చేయకూడదని తెలుపడం జరిగింది . టి.జి.బి బ్యాంకు పరిధిలో చాలా కాలంగా యం.సి.పి లు పెండింగ్ ఉన్నందున సత్వర చర్యలు తీసుకోవలసినదిగా యల్.డి.యం కు సూచించడం జరిగింది. ఇందిరా



మహిళా శక్తి కార్యక్రమాలలో ప్రత్యేక చొరవ చూపి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ గ్రౌన్డింగ్ జరిగేలా చూడాలని, పాడి పశువుల యూనిట్ ల గ్రౌన్డింగ్ ను వచ్చే సమీక్ష సమావేశము లోపు పూర్తి చేయాలని ఎ.పి.యం మరియు స్త్రీ నిధి స్టాఫ్ ను ఆదేశించడం జరిగింది.

డి.ఆర్.డి.ఓ జయదేవ్ ఆర్య మాట్లాడుతూ బ్యాంకు లింకేజి ను జిల్లా లో మొదరి వరుస లో ఉంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బ్యాంకు లో సబ్మిట్ చేసిన ప్రతి యం.సి.పి సాంక్షన్ జరిగేల చూడాలని తెలిపారు. గత సంవత్సరం విద్యార్థులకు యునిఫార్మ్ సకాలములో అందించి ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుండి స్వయం సహాయక సంఘాలు మంచి పేరును పొందాయని, అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా సకాలములో విద్యార్థులకు స్కూల్ యునిఫార్మ్ స్తిచింగ్ చేసిన అందించడానికి తరగతుల వారిగా కొలతలు తీసుకొని రిపోర్ట్ అందిచాలని తెలిపినారు. ఈ కార్యక్రమములో యల్.డి.యం హరి బాబు , పి.డి-డి.యం.సి కె,హనుమంత రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ టి.మధుసూదన్, డి.పి.యమ్స్, ఎ.పి.యమ్స్, సి.సి లు, టి.యం.సి లు తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న యాదగిరి శేఖర్ రావు శనివారం రోజున నిజామాబాద్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముగించుకొని కరీంనగర్ కు తిరిగి వెళుతున్న క్రమంలో కోరుట్ల వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు లారీ డీ కొట్టుకోవడం జరిగింది.డీ కొట్టుకున్న సమయంలో యాదగిరి శేఖర్ రావు కారులోనే ఉండడం వల్ల ఏం జరిగిందో అంటూ పలువురు అభిమానులు ఆందోళనకు గురయ్యారు.కాసేపట్లో స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కు ఏం కాలేదు స్వల్ప గాయాలు అయ్యాయని తెలియడం తో అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.మద్దతుదారులు, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ ప్రచార కమిటీ సభ్యులు తెలిపారు.ఎన్ని సమస్యలు ఎదురైనా ప్రజాసేవపై తనకున్న నిబద్ధతను కొనసాగిస్తానని, మీ అందరి ఆశీస్సులు నా పై బలంగా ఉండడం వలన నాకు ఏమి కాలేదు అని యాదగిరి శేఖర్ రావు తెలిపినట్లు ప్రచార కమిటీ సభ్యులు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని చల్లగిద్ద తండాకు చెందిన మీరాబాయి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 51,000 రూపాయల చెక్కును శనివారం లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారికి శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన మీరాబాయి ఈ కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



కల్హేర్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ కృష్ణాపూర్ గ్రామనికి చెందిన రాములు తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని శనివారం వారి స్వగ్రాహానికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాములు, చాకలి పీరయ్య, హన్మాండ్లు, మల్లేశం, యాదుల్ల, లక్ష్మా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

## - అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్



గజ్వేల్ మేజర్ న్యూస్ : ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలకు బీరువా, ఫర్నిచర్, చైర్స్ అందజేత. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ పాఠశాలలో ఇంతకు ముందు ఆరవ తరగతి వరకు చదువుకున్న అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ తాను చదువుకున్న పాఠశాలకు ఏ విధంగానైనా సహాయం చెయ్యాలని అనుకోని జనవరి 26 నాడు పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉపాధ్యాయులకు బుక్స్, రిజిస్టర్ పెట్టుకోవడానికి క్లాస్ రూమ్ లలో ఫర్నిచర్స్ లేవని శనివారం బీరువా, 7 టేబుల్స్, ఏడు చైర్స్ అందివ్వడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ మాట్లాడుతు మేము పడుతున్న మా బాధలు చూసి ముందుకొచ్చి సహకరించిన లాస్య (భార్గవి) శ్రీనివాస్ కి చిరు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామం మల్లన్న సాగర్ లో ముంపునకు గురికాక ముందు పాఠశాలలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు ఉండేవి అని అన్నారు. ఇప్పుడున్న పాఠశాల ఎంతో విశాలంగా నిర్మించారు కానీ సౌకర్యాలు మాత్రం మర్చిపోయారని అన్నారు. ఈ స్కూల్లో సెవెంత్ వరకు ఉన్నా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారని అన్నారు. ఇంక ఇద్దరు ఉపాధ్యాయుల్ని అందించాలని జిల్లా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ని కోరుతున్నాము . ఈ స్కూల్లో చదువుకొని ఎంతోమంది విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి మంచి ప్రయోజకులు అయినారు. మీరు కూడా పాఠశాలకు తోచిన సహాయం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, సి అర్ పి చంద్రశేఖర్, సిరిమిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్ళికి వాసవి క్లబ్ చేయూత




సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సమన్వయకర్త పుల్లూరి శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా తన ఆర్థిక సహాయంతో వైశ్యా భవన్ గోశాలలో గోవులకు దాణా అందించారు.అనంతరం నిరుపేద చీకోటి లక్ష్మి,లక్ష్మయ్య దంపతుల కూతురు వీణ వివాహానికి యాభై కిలోల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లో తన తోటి ఆఫీసర్ మిత్రుడు శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా ఇలా అవసరమైన వారికి సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని అభినందించారు.ప్రతి ఒక్కరూ వారికి ఉన్నదానిలో సేవ చేయడానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలోరీజియన్ చైర్మన్ పూల్లూరి శశాంక్,డి,ఎస్,ఓ చింత రాజేంద్రప్రసాద్,జోన్ చైర్మన్లు చకిలం రవి,అర్వపల్లి హరి కిరణ్,పూర్వ అధ్యక్షురాలు పూల్లూరి నాగరాణి,అధ్యక్షులు మురంశెట్టి కుమార్,చిగుళ్ళపల్లి మంజుల,ప్రధాన కార్యదర్శి చిగుళ్ళపల్లి సత్యనారాయణ,బెజగాం రూపా,కోశాధికారి బెజగాం రమేష్,గ్రీటింగ్స్ చైర్మన్లు మర్యాల వీరేశం,ఆమెటి స్వప్న,పెద్ది శ్రీనివాస్,గౌరిశెట్టి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# చెర్లగోపులారాన్నిసందర్శించిన డి ఎల్ పి ఓ అనిత

### అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని గ్రామస్తులు

### ఆవేదన కార్యదర్శి రాకపోవడం వల్లనే పథకాలు అందడం లేదని గ్రామస్తుల లిఖితపూర్వక ఫిర్యాదు



కొండాపూర్ మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చెందడం లేదని అందుకు పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యమేనని వివిధ పత్రికలలో వచ్చిన కథనాను స్పందిస్తూ.. శనివారం డి ఎల్ పి ఓ గ్రామంలో తనిఖీలు నిర్వహించారు.తనిఖీలలో భాగంగా గతంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు సర్వే పంచాయతీ కార్యదర్శి చేశారా! అని ప్రజలనుఅడగగా.. లేదని ప్రైవేట్ వ్యక్తులు వచ్చారని పంచాయతీ కార్యదర్శి రాలేదని,ఇంటి నిర్మాణ పర్మిషన్ కొరకు తప్పనిసరిగా రు.15000-/- అడుగుతున్నారని అధికారితో ప్రజలు అన్నారు. పంచాయతీ రికార్డులను అడుగగా.. కనీసం రిజిస్టర్లు పెట్టకపోవడం గమనర్హం.అనంతరం డి ఎల్ పి వో అనిత మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పట్ల ఎటువంటి సమస్యలు ఉన్న లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని కోరారు. గ్రామంలో జరిగిన స్థితిగతులను పై అధికారికి తెలియజేస్తామన్నారు. ఈ తనిఖీలలో ఎంపీ ఓ,గ్రామ ప్రజలు ఉన్నారు.

# విద్యార్థులు కృషి పట్టుదలతో చదవాలి




కుకునూర్ పల్లి,మేజర్ న్యూస్ : విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలని పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మోటివేషన్ స్పీకర్ దొమ్మాట బాల్ రెడ్డి అన్నారు కుకునూరుపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో శనివారం ఎంఈఓ బచ్చలి సత్తయ్య అధ్యక్షతన ఆరవతరగతి నుండి పదవతరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి మోటివేషన్ స్పీకర్ దొమ్మాట బాల్ రెడ్డి పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ కోలా అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున భయపడకుండా పరీక్షలు రాయాలని అలాగే స్ట్రెస్ గురికాకుండా ఉండాలని అన్నారు విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అందుకు ప్రణాళిక బద్దంగా చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రామక్కపేట సాంఘిక సంక్షేమ

### గురుకుల పాఠశాలలో విజి సెట్ పరీక్ష నిర్వాహణ..


#### పరీక్ష పర్యవేక్షణ అధికారి డాక్టర్ శారద



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: నేడు దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట సాంఘిక సంక్షేమ సంక్షేమ గురుకుల పాఠశాలలో వీజీ సెట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పరీక్ష పర్యవేక్షణ అధికారి డాక్టర్ శారద ప్రకటన లో తెలిపారు.ఈ పరీక్ష కు 286 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్స్ బ్లూ లేక బ్లాకు బాల్ పెన్నును వెంట తీసుకొని రాగలరన్నారు.ఈ పరీక్ష సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుంది జరుగుతుందన్నారు. పరీక్ష సమయానికి ఒక గంట ముందు హాజరు కాగలరని తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

### :విద్యుత్ ఏఈ యాసీన్



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని 33/11 కేవీ రామోజీ పల్లి, 33/11కేవీ బూరుగుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో 10:00 నుండి 2:00 వరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్, ముందస్తు విద్యుత్ సరఫరాలో అంతరాయం కాకుండా , పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అందుకు ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ యాసిన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉపాధ్యాయునిపై ఫోక్సు కేసు నమోదు

కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఖమ్మం పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కేసు గాని దేవయ్య ఉపాధ్యాయునిపై ఫోక్స్ చట్టం కింద కేసు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో జీవశాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ విద్యార్థినిలను అసభ్యంగా ప్రవర్తిస్తూ శారీరకంగా వేధించారని విద్యార్థులు తెలిపారు కొద్దిరోజుల క్రితం ఓ విద్యార్థినిని సైన్స్ ల్యాబ్లో పిలిపించుకొని అసభ్యంగా ప్రవర్తించారన్నారు ఈ విషయం బయట చెపితే నిన్ను పరీక్షలలో ఫేలు చేస్తానని బెదిరిస్తూ వారిపై ఇలా అగత్యానికి పాల్పడ్డాడన్నారు ఉపాధ్యాయుని వేధింపు భరించలేక విద్యార్థినులు ప్రధానోపాధ్యాయుడికి అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ మమతకు విద్యార్థులు ఫిర్యాదు చేశారు ప్రధానోపాధ్యాయుడు జరిగిన విషయాన్ని జిల్లా విద్యాధికారికి తెలుపుతూ సదరు ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేశారు విషయం బయటకు రావడంతో విద్యార్థినిల తల్లిదండ్రులు యువకులు శనివారం పెద్ద సంఖ్యలో పాఠశాలకు చేరుకొని విద్యార్థినిలు శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు చేస్తున్న ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సిఐ విద్యాసాగర్ సి టీం తో వచ్చి ఉపాధ్యాయుడు దేవయ్య విద్యార్థులతో ప్రవర్తించిన తీరుపై విచారణ చేపట్టారు బాధిత విద్యార్థినిలు అందరూ జరిగిన విషయాన్ని పోలీసులకు క్లుప్తంగా తెల్పడంతో తల్లిదండ్రులను ఉపాధ్యాయుడు దేవయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు మైనర్ బాలికలను వేధిస్తూ అసభ్య ప్రవర్తలతో వారిని భయభ్రాంతులకు గురిచేసిన ఉపాధ్యాయుడు దేవయ్య పై ఫోక్సు చట్టం ప్రకారము కేసు నమోదు చేసినట్లు తెలిపారు దేవయ్య పుట్టినరోజు విందుల పేరిట విద్యార్థులలోకి తరచుగా వెళ్లడం రాత్రి సమయాల్లో ఇండ్లలోకి వెళ్లవాడని స్థానికులు తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులు రాత్రి సమయంలో ఇండ్లలోకి రావద్దని ఉపాధ్యాయుని మందరించిన వినకుండా వెళ్లేవాడని అతనిపై తగు చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని కోరారు దేవయ్యను త్రీ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిపారు.

# ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పై సిబ్బందికి అవగాహన కార్యక్రమం

● పని ప్రదేశంలో మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలి.. ● ఇతరుల పట్ల గౌరవం అనేది మొదటగా మన నుండి ప్రారంభంకావాలి.. ● 3-నెలల వృత్తి నైపుణ్యత శిక్షణను పూర్తి చేసుకున్న కొత్త కానిస్టేబుల్స్ కు పలు సూచనలు

: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియయస్.,

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....గీతం ఇంజినీరింగ్ కాళాశాల, రుద్రారం నందు ఏర్పాటు చేసిన ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, వర్క్ ప్లేస్ నందు మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపుల గురించి సిబ్బందికి ఒక రోజు అవగాహన కార్యక్రమాని నిర్వహించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్. . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వర్క్ ప్లేస్ నందు మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అన్నారు. నూతన చట్టాల ప్రకారం మహిళల పై జరుగుతున్న నేరాలకు కఠిన శిక్షలు ఉన్నాయని గుర్తుచేశారు. అదే విధంగా పోలీసు స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్కరితోనూ మర్యాదగా మాట్లాడాలని పోలీసు శాఖకు మంచి పేరు రావాలంటే గ్రౌండ్



లెవెల్ లో ప్రజలకు దగ్గరగా ఉండే సిబ్బంది ప్రవర్తన మీదనే ఆదారపడి ఉంటుందని ఎస్పీగారు అన్నారు. ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ గురించి మాట్లాడుతూ... మొదటి నుండే ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ నందు ఒక సిస్టమేటిక్ గా/క్రమ బద్దమైన ప్లాన్ ను కలిగి ఉండాలని, ఏది అవసరం, ఏది



అత్యవసరం అనేది గుర్తెరిగి డబ్బులు ఖర్చు చేయాలని అన్నారు. అనవసరంగా అత్యాశకు పోయి డబ్బులు రెట్టింపు అవుతాయని, ఇతర సామాజిక మాద్యామలలో వచ్చే అసత్యపు మాటలను నమ్మి మోసపోరాదని అన్నారు. అనవసర లోన్ యాప్ ల జోలికి వెళ్లరాదని, మన అవసారాన్ని బట్టి ముందుకు వెళ్లాలని అన్నారు.

అనంతరం ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సలహాదారు రూప్ కుమార్ (సి.ఎ) మాట్లాడుతూ.. ఎలాంటి ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్ చేయడం వలన లాభాలు పొందవచ్చు అని, ఇన్ కం టాక్స్ రిటర్న్ ఏవిధంగా ఫైల్ చేయాలి, అనే మెలకువలతోపాటు సిబ్బంది అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాధనాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ . అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, డియస్పిలు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎఆర్ డీఎస్పీ నరేందర్, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఎస్ఐలు ఎస్బీ ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీర్బి ఇన్స్పెక్టర్స్ రమేష్, ఆర్.ఐ లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్, శ్రీనివాస్ రావ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్



బెజ్జంకి,సూర్యన్యూస్: పట్టభద్రుల శ్రేయస్సు కాంగ్రెస్ లక్ష్యమని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఊట్కూర్ నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ తెలిపారు. శనివారం మండలంలోని గూడెం,వడ్లూరు గ్రామాలలో పార్టీ శ్రేణులతో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించి పట్టభద్రుల ఓటర్లను కలిసి ఊట్కూరు నరేందర్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో సుమారు 55 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొంరయ్య,డైరెక్టర్ పులి సంతోష్,ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు బోనాల ఐలయ్య,మంద శేఖర్,నాయకులు బైర సంతోష్,పులి రమేష్,అనిల్,నిఖిల్,వేణు,రాము,ప్రభాకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా నేరస్తుడు అరెస్ట్ : సిద్దిపేట ఏసీపీ మధు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: టెలికమ్ నగర్ కి చెందిన సన్నవల దయానందం ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు తన యొక్క బైక్ NO: AP36AN-6382 గల దానిని ఎవరో గుర్తు తెలియని వక్తి దొంగిలించిన విషయంలో కేసు నమోదు కాగా శనివారం రోజున ఉదయం 11:30 గంటలకు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కు అందిన సమాచారం మేరకు రాజీవ్ రహదారి లో డబల్ బెడ్ రూమ్లకు దగ్గరలో పై నిందితుడు Passion pro bike No: AP36AN6382 గల దానిపై వెళుతుండగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ తన సిబ్బంది కనకరాజు,.ప్రశాంత్ లతో కలిసి నిందితుడిని పట్టుకొని విచారించగా దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట గ్రామానికి చెందిన ఆస సుదర్శన్ తండ్రి రాజ మల్లయ్య వయస్సు 32 సంవత్సరములు గల వ్యక్తి పలు చోట్ల మోటార్ సైకిళ్ళు దొంగాతనాలు చేసినట్లు ఒప్పుకునాడనీ పోలీసులు తెలిపారు. అతని వద్ద నుండి 5 మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిల్ ల వివరాలు

AP 36 AN 6382 ,, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ,
TS 36 8291,,టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ,
AP 15 AW 6246 ,, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ,
TS 15 EK 8966 ,, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ,
TS 09 EM 8587 ,, హైదరాబాద్ అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో

పై నేరస్థుడు గతంలో కూడా సిద్దిపేట వన్ టౌన్, టూ టౌన్ పరిధిలో దొంగతనాలు చేసి అట్టి కేసులలో జైలుకు వెళ్లి వచ్చినాడనీ , నేరస్థున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్. కేసుల చేదనలో కీలక పాత్ర వహించిన సిబ్బంది కనకరాజు, ప్రశాంత్, సుధాకర్ రెడ్డి లను ఎసిపి మధు అభినందించి నగదు రివార్డు అందజేశారు.

# యువ ఉత్సవ్ విజయవంతంగా నిర్వహించాలి

## అడిషనల్ కలెక్టర్.గరిమ అగ్రవాల్




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2024-25 విజయవంతంగా నిర్వహించాలని జిల్లా అదన పు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్ అన్నారు. యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని అమలు చేయుటకు జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టరు అధ్యక్షతన కలెక్టరేట్లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ ఉత్సవాల్లో ఆరు భాగాలపై దృష్టి సారించి, కార్యాచరణ అంశాల్లో భాగంగా జిల్లా విద్యా శాఖ అధికారి మరియు ఇతర అధికారుల సమన్వయంతో పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర సంబంధిత సంస్థలతో సమన్వయం చేస్తూ, సైన్స్ మేళా ప్రదర్శన (వ్యక్తిగత మరియు బృందాలు వారిగా) సహా ప్రతి కార్యక్రమాల పర్యవేక్షణ కొరకు కమిటీలు ఏర్పాటు చేయమని ఆదేశాలు జారి చేసినారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళశాలల్లోనీ ప్రిన్సిపాల్స్, ఎన్ ఎస్ ఎస్ , పిఓ/ టి , ఎన్ సి సి, ఎ ఎన్ ఓ లతో మరియు పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర సంస్థలతో సమన్వయం చేయడం ద్వారా యువ ఉత్సవ్కు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సైన్స్ మేళా ప్రదర్శన. వివిధ రంగాలలో వినూత్న ప్రాజెక్టులపై దృష్టి సారించాలనీ,యంగ్ రైటర్స్ కాంటెస్ట్: ఇచ్చిన అంశంపై రచనల పోటీ. యంగ్ ఆర్టిస్ట్స్ కాంటెస్ట్: పెయింటింగ్ పోటీ (వివిధ శైలులు). ఫోటోగ్రఫీ పోటీ &వర్క్షాప్: ఫోటోగ్రఫీ పద్ధతులపై వర్క్షాప్ తర్వాత నేపథ్య ఫోటో సమర్పణ. ఉపన్యాస పోటీ: సంబంధిత అంశాలపై ప్రసంగాలు. జిల్లా సాంస్కృతిక ఉత్సవం (గ్రూప్ ఈవెంట్లు): స్థానిక కళ మరియు సంస్కృతిని ప్రదర్శించడం జరుగును అని తెలిపారు. జిల్లా స్థాయి యువ ఉత్సవాల్లో ఆరు కార్యక్రమాలకు అర్హత 15-29 సంవత్సరాలు (30 సెప్టెంబర్ 2024 నాటికి) కల్గిన యువతి యువకులు వారి రిజిస్ట్రేశన్ చేసుకుని పాల్గొనవల్సింధిగా తెలిపారు. ఈ నెల 25 వ తేదీ న విపంచి కలానిలయంలో జరిగే యువ ఉత్సవ్ పోస్టర్ ని



విడుదల చేసారు. ఈ సమావేశంలో యువజన ఉత్సవాల కమిటి సభ్యులు జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి &డీ.వై.ఎస్.ఓ శ్రీనివాస్ రెడ్డి, డీ.పి.ఆర్.ఓ రవికుమార్, ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, మహిళా ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్, డీఐఈ ఓసూపరింటెండెంట్ మూర్తి, ఎన్.వై.కే కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, ఎ.ఎమ్ ఓ అధికారి బేతి భాస్కర్, యెన్.ఎస్.ఎస్ అధికారులు డా.సువర్ణదేవి , డా.ఎమ్.శ్రద్ధనందం, డా.స్రవంతి, రాంచంద్రం హజరైనరు.

# ఖేడ్ లో పోస్టల్ కార్డుల ఉద్యమం



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు రవాణా సౌకర్యం కొరకు ప్రతి ఒక్కరికి ఎలక్ట్రికల్ స్కూటీని పంపిణీ చేస్తామని కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ చెప్పి మమ్మల్ని మోసం చేశారని నారాయణఖేడ్ నియోజకవర్గనికి చెందిన విద్యార్థినీ విద్యార్థులు పోస్టల్ కార్డు రాసి ప్రియాంక గాంధీ కి పోస్ట్ ద్వార పంపించారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి కూతురి బిఆర్ఎస్వి స్టేట్ జనరల్ సెక్రెటరీ మహా రెడ్డి శ్రేయ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు ఆంజా గౌడ్, జిల్లా నాయకులు అశోక్ రెడ్డి మండల పార్టీ యువత అధ్యక్షుడు మచ్చేందర్, నాయకులు ప్రశాంత్ సాగర్, చంద్రశేఖర్ రెడ్డి, చింటూ నరేష్, ప్రమోద్ గౌడ్, భూమేష్, గౌరీ ప్రసాద్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బిసి కులగనన దేశానికి ఆదర్శం

## - ముఖ్యమంత్రిని కలిసిన నీలం మధు ముదిరాజ్

పఠాన్ చేరు మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగనన ద్వారా జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించాలి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ క్యాండేట్ నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. శనివారం జ్యోతిరావు పూలే భవన్ ప్రజాభవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కులగనన బీసీ రిజర్వేషన్లు అసెంబ్లీలో బిల్లు అంశంపై బీసీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు.





**నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.....**

బీసీలమంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం, ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చండి అని ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేసిన నీలం మధు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగనన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టి అంశంతో పాటు బీసీల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించాం అని ఆయన తెలిపారు. అన్ని కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం రిజర్వేషన్లను కల్పించే అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు అని ఆయన తెలిపారు, దానికి తోడు చిరకాలంగా ముదిరాజుల డిమాండ్ బిసి డి నుంచి బీసీ ఏలోకి చేర్చాలని ముఖ్యమంత్రి నీ-కోరిన నీలం మధు ముదిరాజ్, ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

## పరీక్షల ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం , జిల్లాలోని. హవేలీ ఘన్పూర్ మండలం కేంద్రం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,









సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం 9 వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బిసి ముఖ్య నాయకుల సమావేశం పాల్గొన్న గాలి అనిల్ కుమార్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...హైదరాబాద్ బేగంపేట్ లోని ఫూలే భవన్ లో సీఎం రేవంత్ రెడ్డి, టిపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్. కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టి.. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను మొదలుపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మలివిడత కులగణన కూడా వేగవంతం చేసి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గాలి అనిల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కూడా అమలు చేస్తుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే బీసీ కులగణన జరగడం గర్వకారణమన్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని మిగిలిన రాష్ట్రాల్లోనూ బీసీ కులగణన ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలోని బీసీలందరు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని చెప్పారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆశిస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని గాలి అనిల్ కుమార్ వెల్లడించారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



బెజ్జంకి,సూర్యన్యూస్: పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్,బెజ్జంకి పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఎస్సై కృష్ణారెడ్డి శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులో శుక్రవారం రాత్రి కొందరు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 6480 నగదు,5 మొబైల్ ఫోన్లు,3 బైకులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు,ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

## శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని పోతన్ పల్లి గ్రామం లో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి శివాలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ వేడుకల్లో పాల్గొని ఆ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి హారతి తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల. చంద్రశేఖర్ రెడ్డి వారికి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట విరరెడ్డి భూమ్ రెడ్డి గోపాల్ రెడ్డి సాయి రెడ్డి పండరి గ్రామ పెద్దలు యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

***- మల్లికార్జున స్వామి జాతర కు సర్వం సిద్ధం - ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్***

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పట్టణ పరిధిలోని హరహర మహాదేవ శంభో శంకర శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. శనివారం నాడు మున్సిపాలిటీ శానిటైజర్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ లక్ష్మి కాంత్ రెడ్డి వారి బృందంతో, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ తో కలిసి ఆలయం చుట్టుపక్కల పరిశీలించారు. ఆలయం చుట్టూ శుభ్రతగా ఉండాలని అన్ని చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు అయన తెలియజేశారు.

***ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.....***

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేశాం, శివరాత్రి సందర్భంగా శివాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా- అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం అని ఆయన తెలిపారు, నగరానికి ఆనుకొని ఉన్న శివయ్యను తరించేందుకు- ఇతర గ్రామాల- నుండి- పట్టణాల నుండి- అనేక భక్తులు పాల్గొంటారు కాబట్టి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసాము అని మీడియా సమావేశంలో తెలియజేశారు, ఈనెల 25వ తారీకు మంగళవారం



నుండి మార్చ్ ఒకటి రెండవ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు జరుపబడతాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శశిధర్ గుప్తా, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అస్తిత్వాలు, సంస్కృతులను రూపుమాపడంలో మాతృభాషల ప్రాముఖ్యతను తెలియజేస్తోంది

### ప్రిన్సిపల్ చైర్పర్సన్ అనిత అబ్రహం




గజ్వేల్ మేజర్ న్యూస్: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మాస్టరింగ్ ది ఆర్ట్ ఆఫ్ కమ్యూనికేషన్పై వర్క్షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్, చైర్పర్సన్ ప్రొఫెసర్ అనితా అబ్రహం ప్రారంభించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవడం మన అస్తిత్వాలు, సంస్కృతులను రూపుమాపడంలో మాతృభాషల ప్రాముఖ్యతను తెలియజేస్తోందని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని పెంపొందించడంలో భాషల శక్తికి ఈ రోజు నిదర్శనమని పునరుద్ఘాటించారు. ఇంగ్లీష్ విభాగాధిపతి కె .కమలా క్రిస్టియానా మాట్లాడుతూ సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించడంతోపాటు, అంతరించిపోతున్న భాషలను రక్షించడంతోపాటు సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించడం విద్యావేత్తల బాధ్యతను ఈ వేడుక గుర్తుచేస్తోందని అన్నారు. పోస్టర్ మేకింగ్, ప్రెజెంటేషన్స్, లాంగ్వేజ్ ట్రీ వంటి వాటితో ఈ కార్యక్రమం ముస్తాబవుతుందని ఆమె తెలిపారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని న్యూజెర్సీకి చెందిన రిసోర్స్ పర్సన్ ఆరాధనా జార్జ్, సీనియర్ గ్లోబల్ మార్కెటింగ్ మేనేజర్, "మాస్టర్ ది ఆర్ట్ ఆఫ్ కమ్యూనికేషన్: స్పీక్ సో పీపుల్ లిసన్, (మీరు కమ్యూనికేట్ చేసే విధానాన్ని మార్చడానికి ఎందుకు శక్తిని అన్లాక్ చేయండి.) అనే అంశంపై వర్క్షాప్ నిర్వహించారు. మాస్టరింగ్ ఆఫ్ కమ్యూనికేషన్ వ్యక్తిని స్పష్టంగా, ఒప్పించే విధంగా మరియు చిరస్మరణీయంగా కమ్యూనికేట్ చేయడానికి వీలు కల్పిస్తుందని ఆమె వివరించారు. కమ్యూనికేషన్ మార్గంలో విప్లవాత్మక మార్పులు చేసే గోల్డెన్ సర్కిల్ కాన్సెప్ట్తో అన్లాకింగ్ ది పవర్ పై అని ఆమె నొక్కి చెప్పారు. ఆమె వివిధ సర్కిల్ల ఫ్రేమ్ వర్క్ను వివరించింది, ఎందుకు- అంతర్గత వృత్తం, ఎలా- మధ్య వృత్తం, బయటి వృత్తం ఏమిటి. రిసోర్స్ పర్సన్ జీవితంలో గోల్డెన్ సర్కిల్లను చేర్చుకోవడం, వ్యక్తుల మధ్య విశ్వాసం, విశ్వాసం మరియు ప్రేరణను పెంపొందించడం గురించి వివరించారు. తరువాత ఆమె ఈ అంశంపై విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించారు .విద్యార్థుల ప్రతి సానుకూల స్పందనకు ఆమె చాక్లెట్లు ఇచ్చింది, ఇది ఉత్సాహాన్ని పెంచింది, ఆత్మవిశ్వాసాన్ని పెంచింది మరియు విద్యార్థులు బృందాలుగా పనిచేయడం ప్రారంభించారు మరియు చివరికి పర్యావరణం మరింత నేర్చుకునే మరియు పరస్పర చర్చనీయాంశమైంది కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ శోభా రాణి విద్యార్థులకు మరియు అధ్యాపకులకు క్విజ్, డిబేట్స్ మరియు రిడిల్స్ పూర్తి మరియు రిడిల్స్ పోటీలను నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీలత, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, జయరాజు, జె.ఉమారాణి, డాక్టర్ సుజాత, అన్వర్, డాక్టర్ సునీత, స్వర్ణ, దేవదాస్, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ ను గాలికి వదిలి అమ్ముడు పోయిన

## ప్రసన్న హరికృష్ణ బిసి కుల సంఘాల ఐక్యవేదిక

### *: రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్*

గజ్వేల్ మేజర్ న్యూస్: విద్యార్థుల భవిష్యత్ ను గాలికి వదిలి అమ్ముడు పోయిన ప్రసన్న హరికృష్ణ కోచింగ్ సెంటర్లకు అమ్ముడుపోయాడని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజుపడు హరిప్రసాద్ విమర్శించారు. గజ్వేల్ లో శనివారం రోజు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టబదులు నియోజకవర్గ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రసన్న హరికృష్ణకు బిసిల మధ్యలో చీలికలకు ప్రయత్నం చేస్తూ బిజెపి పార్టీ కనుసన్నలలో పనిచేస్తున్నాడని స్పష్టం చేశారు. బిజెపికి హరికృష్ణకు జరిగిన ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజకీయ ఓనమాలు నేర్చుకునే సమయంలోనే వివిధ పార్టీల అఫిస్ ల గుమ్మం తొక్కడం సిగ్గుచేటని, మొదట కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరకరించాడంతో బిఆర్ఎస్ పార్టీ వైపు చూసి అక్కడ కూడ నిరాశ ఎదురు కావడంతో చేసేదిలేక బిఎస్పి టికెట్ మీద పోటీ చేస్తూనే బిజెపి పార్టీతో కుమ్మక్కు రాజకీయాలకు తెరలేపినట్లు చెప్పారు. ప్రసన్న హరికృష్ణ తను ప్రభుత్వ ఉద్యోగిగా కళాశాలలో పనిచేసిన సమయంలో తను చదువు చెప్పాల్సిన కాలేజీ పిల్లలను గాలికి వదిలేసి కోచింగ్ సెంటర్స్ లకు అమ్ముడు పోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు తన సొంత ఎజెండాను అమలు చేసి తన దృష్టి అంత పుస్తకాల తీయడం పైననే పెట్టి తద్వారా కోట్ల రూపాయలు దండుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ప్రసన్న హరికృష్ణ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించుకొని ఇప్పుడు ఎమ్మెల్సీ గా పోటీ చేస్తూ కేవలం డబ్బులు సంపదనే లక్ష్యంగా అతను రాజకీయాలకు వచ్చారని అన్నారు. హరికృష్ణ ను నమ్మడానికి బిసి అమాయకులు కారని, అతడు ఉద్యోగంలో ఉన్న కాలంలో ఏనాడు బిసి ఉద్యమంలో పాల్గొనలేదని కనీసం తెలంగాణ ఉద్యమంలో కూడ జై



తెలంగాణ అని నినాదం చేసిన సందర్భాలు లేవని మండిపడ్డారు.
అలాగే పేద విద్యార్థుల కోసం చేసిన కృషి కూడ ఏమీ లేదని పేర్కొన్నారు. హరికృష్ణకు ఎందుకు ఓట్లేసి గెలిపించాలని, తను స్వయంగా నాకు ఓట్లు వెయ్యాలి టీచర్ ఓటు మాత్రం బిజెపి అభ్యర్థికి వెయ్యాలని తన అనుచరుల ద్వారా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.
ప్రసన్న హరికృష్ణ తను చదువు చేసిన బడిలో ఎంతోమంది విద్యార్థుల ఉన్నతమైన స్థానంలో ఉన్నారో చెప్పాల్సిన అవసరం ఉందని, తను మాత్రం నేను కోచింగ్ ఇవ్వడం ద్వారా ముప్పై వేల మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని చెప్పటానికి సిగ్గు ఉండాలని దీప్తి పొడిచారు.
ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలు చాలా అప్రమత్తంగా ఉండాలని, బీసీలను చీల్చే కుట్ర జరుగుతుంది అని ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సమాజాన్ని కోరుతున్నట్లు వివరించారు
ఈ విలేకరుల సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పోన్నం అనీల్ గౌడ్, రారోజుల శివ కుమార్, నార్ల అశోక్, పరునంది సంపత్, గాజుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుడు అదృశ్యం



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామానికి చెందిన- ఎరు అంబయ్య 44 సంవత్సరాలు, మతి- స్థిమితం సరిగ్గా లేనందువల్ల,ఉదయం 6 గంటలకు ఇంటి నుండి వెల్లిన వ్యక్తి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రుల దగ్గర ఆచూకీ కొరకు ఎంత వెతికిన కనబడకపోవడంతో, ఏరు వినోద గుమ్మడిదల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వినోద మరిది అంబయ్య ఆచూకీ ఎక్కడున్నా వెతికి అప్పజెప్పాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# చిట్కుల్లో నీటి గోస




పఠాన్ చేరు మేజర్ న్యూస్ :ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గత నాలుగు రోజులుగా తాగునీరు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

***వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డప్పు రాజు మాట్లాడుతూ...***

ఇస్నాపూర్ పంచాయతీని పక్కన గ్రామాలు కలుపుకొని నూతన మున్సిపాలిటీ గా ఏర్పాటు చేశారు. పంచాయతీ గా ఉన్నప్పుడు చిట్కుల్ గ్రామం నీటి గోస అనేది చూడలేం అంటున్న గ్రామస్తులు, ఇప్పుడు మున్సిపాలిటీ అయ్యాక నీటి ఘోష మొదలయ్యింది. అని గ్రామస్తులు మున్సిపల్ కార్యాలయానికి తరలి వెళ్లారు. అక్కడ ఎవరు పట్టించుకోకపోవడంతో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్కుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు

***కొనసాగుతున్న నిరసనలు, నిరాహార దీక్షలు - 18 వ రోజుకు చేరుకున్న దీక్ష***





గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్యారా నగర్ గ్రామానికి ఆనుకోనున్న ఫారెస్ట్ లో ఏర్పాటు చేయనున్న- డంపింగ్ యార్డ్- ను వెంటనే రద్దు చేయాలని- గ్రామాల ప్రజలు నిరసనలు - నిరాహార దీక్షలు చేపట్టారు. గ్రామాల్లోని- ప్రజలంతా- కలిసి ఈ దీక్షలు కొనసాగిస్తున్నారు నేటికీ 18వ రోజు సంపూర్ణంగా కొనసాగించారు. శనివారం నాడు మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసి డంప్ యార్డ్ ఏర్పార్టును- ఆపివేయాలంటూ గ్రామస్తులంతా ఎంపీ రఘునందన్ రావు ను కలవడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు అని గ్రామస్తులు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం

సిద్ధిపేట అర్బన్,మేజర్ న్యూస్: మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ వెల్కటూర్ పాఠశాలలో శనివారం రోజున విద్యార్థులే ఉపాధ్యాయులై విధులు నిర్వహిస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముంద్రాతి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలను నిర్వహించడం హర్షించదగిన విషయమని అన్నారు.భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలనీ కోరారు.సమయాన్ని వృథా చేయకుండా ఎస్ ఎస్ ఎస్సీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు .ప్రధానోపాధ్యాయులుగా సంజన ఎంఈఓ గా దిల్ సింగ్ డిఇఓగా రాము పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీ భారీ మెజార్టీటితో గెలిపిద్దాం : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఈనెల 27న జరుగనున్న ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కె మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో శనివారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్న పటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ అధ్యక్షులు బస్వరాజ్ పటేల్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ చైర్మన్లు కేదార్నాథ్ పటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాయికోడ్ పోలింగ్ బూతులో మొత్తం 669 ఓట్లు ఉన్నాయన్నారు గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఏ ఒక్క అభివృద్ధి కూడా మండలంలో జరగలేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగు తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాతనే చాలామంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఏది ఏమైనప్పటికీ పట్టభద్రులందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈయొక్క కార్యక్రమంలో వీరభద్రేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విదర్శన్ రెడ్డి, తాజా మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీలు జి విట్టల్, నల్లోల ఆగమయ్య, నాయకులు జ్ఞానేశ్వర్, సుల్తాన్, ఎండి రఫీక్, ఎం శివకుమార్, లక్ష్మణ్ రావు పాటిల్, నాగేష్ ,చరణ్ ,స్వామి దాస్, వీరేందర్ పాటిల్, శ్రీనివాస్, జి విట్టల్, వై మోహన్, కొల్లూరి రాజకుమార్, ఉమార్ ఖాన్, బస్సు లింగప్ప సంగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక మంజీర విద్యాలయం లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణం లోని మంజీర విద్యాలయం 9 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు . పి విశాలి హెడ్ మాస్టర్, ఎం .మహతి డి ఈ ఓ, ఎస్ సాయి స్వరూప్ ఎం .ఈ .ఓ గా వ్యవహరించారు. విద్యార్థిని విద్యార్థులు వల్లా యొక్క అనుభవాలను స్వయంగా చెప్పడం జరిగింది. ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తారు విద్యార్థుల సహకారం లేకపోతే ఏ విధంగా ఉంటుంది అనేది వాళ్లు ఈరోజు నేర్చుకున్నారు పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ,జయప్రకాష్, భవాని, సుధాకర్, శ్రీనివాస్ మౌనిక తదితరులు పాల్గొన్నారు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి విజ్ఞానంతో నింపేవాడు ఉపాధ్యాయుడు .ఒక డాక్టర్ ఒక లాయర్ ఒక టీచర్ ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్ అయిన మరొకరిని తనలా తయారు చేయలేదు. కానీ ఒక టీచర్ తాను అనుకున్నట్లు మొక్కై వంగనిది మానై వంగునా ,అన్నట్లు తను అనుకున్నట్లు విద్యార్థిని ఎలాంటి విద్యార్థి నైనా తనలో ఉన్న నైపుణ్యాన్ని బట్టి ఆ విధమైనటువంటి అడుగుజాడలో నడిచేటట్టు తయారు చేసే సత్తా ఉన్నటువంటి వాడు ఉపాధ్యాయుడు. అంటూ ఉపాధ్యాయ



వృత్తి గురించి గొప్పగా తెలుసుకున్నామంటూ ఎంతోమంది విద్యార్థులు చెప్పడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ,జయప్రకాష్, భవాని, సుధాకర్, శ్రీనివాస్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధన కోసం పట్టుదలతో చదవాలి : కాంప్లెక్స్ హెచ్ఎం రామస్వామి గౌడ్




మేజర్ న్యూస్,నంగునూర్ : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివేతే అనుకున్న లక్ష్యం సాధించవచ్చు అని నంగునూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు.శనివారం అక్కేనాపల్లి మోడల్ స్కూల్లో పదవతరగతి , ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జనాయ్య అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశం లో మాట్లాడారు. విద్యార్థులకు పది, ఇంటర్మీడియట్ కిలకమని కష్టంతో కాకుండా ఇష్టపడి చదవలన్నారు.ప్రిన్సిపాల్ జనాయ్య మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయలన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యా విలువలు మెలకువలను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, రజిని ,పవన్ కుమార్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వరిగుంతంలోనూతన కూరగాయల మార్కెట్




కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలోనూతనంగా కూరగాయల మార్కెట్ నిర్వహించడం జరిగింది గ్రామంలోని ప్రజలు కూరగాయల మార్కెట్ కి వేరే ఊర్లకు వెళ్లి వారానికి సరిపడా కూరగాయలు తెచ్చుకుంటున్నారు ఇలా చాలా రోజులు జరుగుతున్న క్రమంలో వేరే ఊర్లకు వెళ్లి కూరగాయలు తెచ్చుకోవడం ఇబ్బందికరంగా మారడంతో వరిగుంతం గ్రామస్తులు సొంత ఊర్లోనే కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని శనివారం రోజున నూతనంగా కూరగాయల మార్కెట్ నిర్వహించారు మొదటగా హనుమాన్ టెంపుల్ దేవాలయంలో గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి హనుమాన్ టెంపుల్ ఆవం-ణలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసి కూరగాయలు కొనుక్కొని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం జడ్పిటిసి మేఘమాల సంతోష్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు గ్రామ ప్రజలు పెద్దలుపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న యువ నాయకురాలు శ్రేయ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని పోతాన్ పల్లి (ఆర్) గ్రామంలో శనివారం శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కూతురు రాష్ట్ర యువ నాయకురాలు మహా రెడ్డి శ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ కృష్ణ బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు ఆంజా గౌడ్ మండల పార్టీ యువత అధ్యక్షుడు మచ్చేందర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, శంకర్, ప్రశాంత్ సాగర్, చంద్రశేఖర్ రెడ్డి, చింటూ నరేష్, ప్రమోద్ గౌడ్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం గురుకుల పాఠశాలలో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణ

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ని గురుకుల



పాఠశాలలో కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుంది 23 ఆదివారం రోజున కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించినట్టు ప్రిన్సిపల్ సత్య కుమారి తెలిపారు ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రవేశాలకు 680 మందికి పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలిపారు దీనికి సంబంధించి హాల్ టికెట్ పరీక్ష ప్యాడ్ బ్లూ లేదా బ్లాక్ పెయిన్ ఆధార్ కార్డు పాస్ ఫోటో సైజ్ ఫొటోస్ తో పాటు ఉదయం 9 గంటల వరకు పరీక్ష సెంటర్ కు రావాల్సిందిగా తెలిపారు.

## రంజాన్ పండుగ ముందస్తు ఏర్పాట్లు : జిల్లా అదనపు కలెక్టర్.అబ్దుల్ హమీద్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రంజాన్ నెల ప్రారంభం నుండి రంజాన్ పండుగ ముగిసే వరకు చెయ్యాల్సిన ముందస్తు ఏర్పాట్ల గూర్చి శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ అధ్యక్షతన జరిగింది.
ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ
మార్చి మొదటి వారం రంజాన్ మాసం ప్రారంభం నుండి రంజాన్ పండుగ ముగిసే వరకు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అన్ని శాఖల అధికారులకు తెలిపారు. మసీదు పరిసరాల్లో



శానిటేషన్ పనులు చెయ్యాలని, సరిపడే విదంగ నీటిని సరఫరా చెయ్యాలని గ్రామాల్లో డిపిఓ, మునిసిపాలిటిల్లో మున్సిపల్ కమిషనర్ లు చూసుకోవాలన్నారు. ఈ మాసం మొత్తం ముఖ్యంగా ఉదయం, సాయంత్రం ప్రార్థన సమయాల్లో కోతలు లేని విద్యుత్ సరఫరా చెయ్యాలని విద్యుత్ శాఖ



అధికారులకీ తెలిపారు. అందరికీ సదుపాయం కొరకు మున్సిపల్ పరిధిలో కిరాణా దుకాణాలు, క్లాత్ షోరూం రాత్రి వేళల్లో కొంత సమయాలలో తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకి తెలిపారు. రంజన్ మాసంలో ముఖ్య దినాలలో మసీదుల్లో జనాల తాకిడి ఎక్కువగా ఉ ఒటుందనీ, హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చెయ్యాలని డిఏం అండ్ ఎచ్ఓ కి తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు శాంతి భద్రతలకి భంగం కలగకుండా ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని అలాగే గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులకి తెలిపారు. ముస్లిం కమిటీ పెద్దలు అధికారులు అందరూ సమన్వయం తో పనిచేయాలని సూచించారు.
ఈ సమావేశంలో ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, ఏసిపి లు మదు, పురుషోత్తం, సతీష్, డిపీఓ దేవకీ దేవీ, డిఎం%డ%ఎచ్ఓ పల్వాన్ కుమార్, ఏఓ అబ్దుల్ రహమాన్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ముస్లిం కమిటీ ల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిమెల మోడల్ స్కూల్, ఉస్మాన్ నగర్ కస్తూరిబా
### పాఠశాలల ఆకస్మిక తనిఖీ : కలెక్టర్ క్రాంతి వల్లూరు



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : రామచంద్రాపురం మండల పరిధిలోని వెలిమెల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల, ఉస్మాన్ నగర్ కస్తూరిబాబ్ గాంధీ బాలికల పాఠశాలను శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా పాఠశాలల్లో వంటగదిని డైనింగ్ హాల్ ను, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పిల్లలకు రుచికరమైన వంట వండి పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలో సానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు శ్రద్ధతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

- **కిచెన్ షెడ్లు, స్టోర్ రూమ్ పరిశీలించిన కలెక్టర్**
- **విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్**

ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి నైపుణ్యాలను పరిశీలించారు. పరీక్షలు రాసే విధానంపై విద్యార్థులకు పలు సూచనలు అందించారు.



విద్యార్థులకు మెరుగైన వసతితో పాటు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతిలో మెరుగైన ఫలితాలు 10/10 సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఈవో వెంకటేశ్వర్లు, కళాశాల ఉ పాధ్యాయులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయుల సస్పెన్షన్

- *ఆర్డీవో విచారణ నివేదిక ఆధారంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు.*

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల,కళాశాల వరుసతిగృహంలో విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సస్పెన్షన్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కంగ్టి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులతో వంటలు చేసిన వార్తలు వెలువబడడంతో వెంటనే కలెక్టర్ నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక్ చక్రవర్తిని విచారణకు ఆదేశించారు. ఆర్డీవో గురువారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో, సిబ్బందితో మాట్లాడి విద్యార్థులు వంట చేసిన విషయం వాస్తవమేనని కలెక్టర్కు నివేదిక సమర్పించడంతో ఆర్డీవో నివేదిక ఆధారంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి. మహేష్, టి జి టి ( మ్యాథ్స్ )ఉపాధ్యాయులు కె.శివకుమార్ లను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్కు గురైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## కస్తూరిబా పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్ యువ నాయకురాలు శ్రేయ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ కేంద్రంలోని కేజీబీవి పాఠశాలను శనివారం ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా వారు స్థానిక ప్రిన్సిపల్ సంతోషి కుమారి బాలికలతో మాట్లాడారు పాఠశాలలో మౌలిక వసతులు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తాం అన్న పథకాలు కొత్త మాటలే అయ్యాయనీ వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ ప్రశాంత్ సాగర్ చింటు నరేష్ ప్రమోద్ గౌడ్ జిల్లా నాయకులు అశోక్ రెడ్డి గౌరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## చీలపల్లిలో పూర్వ బాల్య సంరక్షణ దినోత్సవం





మునిపల్లి, మేజ న్యూస్: మండల పరిధిలోని చీలపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో పూర్వ బాల్య సంరక్షణ దినోత్సవాన్ని శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడిలో జరుగుతున్నటువంటి పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు కార్నర్స్ అసెస్మెంట్ కార్డ్స్ ఆటలు మెటీరియల్ తయారు చేసుకోవడం, ఉపయోగాలపై ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శైలజ పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన చింతాకుల రాజు(40)శనివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి, మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన సన్నితుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడుచల్మేటి నాగరాజు,తాడెం మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు,లచ్చపేట రాములు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.